
కథ

# తుంగ

బి.పి.కరుణాకర్



**వారం రోజుల నుండి ఆ సినిమా చూద్దామనుకుంటే చివరకు ఆ రాత్రి రెండో ఆటకు గాని వీలు కాలేదు. సినిమా హాలు మా కాలనీకి అరగంట నడక దూరంలో ఉంది. నడిచినట్టు ఉంటుందని బండి బయటకు తీయలేదు. నా భార్య ఊళ్లో ఉండుంటే నాకు తప్పేది కాదు. ఆమె లేకపోవడం నాకు ఇబ్బందిగానే ఉంది. చాలా విషయాల్లో నాకు శక్తిలా ఉంటుంది.**

సినిమా అయిపోయేసరికి పన్నెండు దాటింది. హాలుకు అటువయిపు మా కాలనీ. సిగరెట్ వెలిగించి నడక మొదలెట్టాను. ఆ సమయంలో రిక్షాలు దొరకవు. పొలాల మీంచి చల్లటి గాలి వీస్తోంది. సగం మిగిలిన చంద్రుడు నాతో పాటే నడుస్తున్నాడు. కాలర్ మెడ చుట్టూ లాక్కున్నాను. పావుగంట నడిచి ఉంటాను. కాలనీ సగం దూరంలో ఉంది. అంతలో నా వెనక ఎవరో పరుగెడుతున్న చప్పుడు వినిపించేసరికి ఆగి వెనక్కి తిరిగి చూశాను. తలలకు ఎర్రతువ్వాళ్లు చుట్టుకున్న ఇద్దరు వ్యక్తులు పరుగెత్తుకుంటూ వస్తున్నారు. ఒకడి చేతిలో ఇనపరాడ్, మరొకడి చేతిలో పొడవాటి కత్తి ఉన్నాయి. వాళ్లు మనుషులను దోచుకోరు. అతి తేలికగా చంపేస్తారు. శవాలను దొరకనీరు. అథవా దొరికినా సాక్ష్యాలుండవు. పంచనామా జరుగుతుంది. కేసులు ఉండవు. వాళ్లను ఎవరయినా తరుముకుంటూ వస్తున్నారని అనుకున్నాను కాని, వాళ్ల అరుపులు విన్నాక కాని నన్ను చంపడానికే నా దగ్గిరకు వస్తున్నారని అర్థం అయ్యాక నా గుండె ఝల్లుమంది. వాళ్లెవరో నాకు తెలియదు. చీకట్లో ముఖాలు స్పష్టంగా కనబడడంలేదు. "వీడే... నరకు.. నా కొడుకును..." నాకు వినబడేలా అన్నవాడి గొంతు బొంగురుగా ఉంది. అది నాకు పరిచయంలేని కంఠస్వరం. అదే మొదటిసారిగా వినడం. రెండోవాడేమన్నాడో నాకు వినిపించలేదు. నేను ఎవరినో వాళ్లకు బాగా తెలుసు. మరో నిమిషంలో నా పనయిపోయుండేది. మొదటివాడు అరిచి నన్ను రక్షించాడు. నేనాగలేదు. పరుగు అందుకున్నాను. రోడ్డు కిందకు వచ్చి పొలాల్లోకి దూసుకువెళ్లాను. చెప్పులు ఎక్కడో జారిపోయాయి. ఎక్కడ ఏముందో ఎటు వెళ్తున్నానో నాకు అర్థం కావడంలేదు. జీవితంలో అంత వేగంగా నేనెప్పుడూ పరుగెత్తలేదు. ఒకప్పుడు స్నేహితులతో కలిసి జులాయిగా తిరిగినమాట నిజమే కాని ఎవరినీ కొట్టలేదు. చంపలేదు. స్వతహాగా నేను పిరికివాడిని. నా ఒడ్డూ పొడుగూ చూసి ఎదుటివాళ్లకు ధైర్యవంతుడిలా కనిపిస్తానంతే. మంచి మాటలతో నా పనులు చేయించుకుంటాను కాని పోట్లాటకు దిగను. నా వ్యాపార విషయాల్లో తప్ప మిగిలిన విషయాల్లో జోక్యం చేసుకోను. నా వెంటబడిన వీళ్లెవరో, నన్నెందుకు చంపాలనుకుంటున్నారో నాకు అర్థం కావడంలేదు. నా వ్యాపారరీత్యా పోటీలకు సంబంధం ఉందని అనుకోను. అవి రహస్యంగా ఉంచుతాను. ఎవరికీ అర్థంకావు.

అట్టే దూరం పరుగెత్తలేకపోయాను. తాటిచెట్టును ఆసరగా చేసుకుని నిలబడ్డాను. ఆయాసంగా ఉంది. దగ్గడానికి భయం వేసింది. ఒళ్లంతా చెమటలు పట్టాయి. కాళ్లూ చేతులు ఒణుకుతున్నాయి. కళ్లు మూతలు పడుతున్నాయి. గర్భిణితో ఉన్న నా భార్య గుర్తు వచ్చింది. ఆమె నాకంటే ధైర్యస్తురాలు. ఆమె ధైర్యంలో నాకు పదోవంతు కూడా లేదు. జేబులోంచి రుమాలు తీసి ముఖానికి పట్టిన చెమటను తుడుచుకున్నాను. చెమట మళ్లీ పడుతోంది. నేనున్న చోట ఎత్తుగా ఉండడం వలన పల్చటి చీకటిలో రోడ్డుమీద ఉన్న వాడిని చూడగలుగుతున్నాను. రెండోవాడు నన్ను వెతుకుతూ ఉండొచ్చు.

పది నిమిషాల తర్వాత రెండోవాడు పొలాల్లోంచి బయటకు వచ్చాడు. ఇద్దరూ కలిసి మా కాలనీ వయిపు వెళ్లసాగారు. వాళ్లకు మా ఇల్లు తెలుసనుకుంటాను. సామాన్యంగా నాతో పాటు నలుగురయిదుగురు శిష్యులు ఉండేవారు. నా దురదృష్టంకొద్దీ ఆ పూట ఎవరూలేరు. మా స్నేహితుడి పెళ్లికి పక్కఊరు వెళ్లారు. నేనూ వెళ్లాల్సినవాడిని. ముఖ్యమయిన పనుండి వెళ్లలేకపోయాను. నా గురించిన సమాచారం ఎప్పటికప్పుడు వాళ్లు తెలుసుకుంటూనే ఇవేళ ముహూర్తం ఈ పనికి పెట్టుకున్నారనుకుంటాను. అలుపు తగ్గి ప్రాణం కుదుట పడేవరకు అక్కడే ఉండిపోయాను. ఒళ్లు గీరుకుపోయింది. చేతి గడియారం ఎక్కడ పడిపోయిందో ఏమో! కాళ్లు నొప్పి పుడుతున్నాయి. కాళ్లకు ముళ్లో, సీసాపెంకులో, ఇనపతీగలో,

**అట్టే దూరం పరుగెత్తలేకపోయాను. తాటిచెట్టును ఆసరగా చేసుకుని నిలబడ్డాను. ఆయాసంగా ఉంది. దగ్గడానికి భయం వేసింది. ఒళ్లంతా చెమటలు పట్టాయి. కాళ్లూ చేతులు ఒణుకుతున్నాయి. కళ్లు మూతలు పడుతున్నాయి. గర్భిణితో ఉన్న నా భార్య గుర్తు వచ్చింది. ఆమె నాకంటే ధైర్యస్తురాలు. ఆమె ధైర్యంలో నాకు పదోవంతు కూడా లేదు. జేబులోంచి రుమాలు తీసి ముఖానికి పట్టిన చెమటను తుడుచుకున్నాను. చెమట మళ్లీ పడుతోంది.**

కోసురాళ్లు గుచ్చుకున్నాయో తెలియడంలేదు. రక్తం కారుతోంది. ఒక్కకాలు నడవనిస్తోంది. కుంటుకుంటూ రోడ్డుమీదికొచ్చాను. రోడ్డు పక్కగా నడుస్తూ అతికష్టంగా ఊళ్లోకి వచ్చాను. మా కాలనీ వయిపు వెళ్తే వాళ్లకు దొరికిపోతాను. అరకిలోమీటరు నడిస్తేకాని నా స్నేహితుల ఇళ్లు లేవు. అంతదూరం నడిచే శక్తి లేదు. రోడ్డు పక్కన ఏ వంతెన మీదో కూర్చుంటే మా కాలనీ నుండి తిరిగివచ్చేవాళ్లకు దొరికిపోతాను. ఈసారి తప్పించుకోలేను. మాటిమాటికి నా భార్య గుర్తు వస్తోంది. ఇది తొమ్మిదో నెల. నాలాటి పిరికవాడు ఆమెకు పుట్టకూడదు. ఆమెకన్నా ధైర్యవంతురాలు పుట్టాలి.

నాకు మొట్టమొదట కనబడిన ఇంటి ప్రహరీ తలుపు తెరుచుకుని వరండాలోకి వచ్చాకకాని నేను గోవిందమ్మ ఇంటికి వచ్చినట్లు గ్రహించ లేదు. మా ఊళ్లో అది పోష్ లొకాలిటీ. అక్కడందరూ కుక్కల్ని పెంచు కుంటుంటారు. ఆమెకు కుక్కలంటే ఇష్టంలేదు. విశ్వాసం పెద్దగా పట్టించుకోదు. డిగ్రీ వరకు కలిసి చదువుకున్నాం. ఎవరితో ఎలా ఉన్నా నాతో మంచిగా ఉండేది. నాలుగేళ్ల పాటు కలిసి పనిచేశాం. ఇద్దరం కలిసే ఎదిగాం. మాకు అభిప్రాయ భేదాలు ఎప్పుడూ కలగలేదు. ఏదో లిటిగేషన్‌లో పడితే నెలకింద కూడా నాలుగయిదు రోజులపాటు ఆమెతో కూర్చుని సహాయం చేశాను. ఎక్కడ పొరపాటు చేసినా కోటిన్నర మునిగి పోతుంది. నేను బయటకొచ్చాక ఆమెకు ఒక కష్టం తర్వాత మరో కష్టం వెంటాడుతున్నట్లనిపిస్తోంది. ఆ లిటిగేషన్ ఏమయిందో తను చెప్ప లేదు. నేను అడగలేదు.

**నా వెనక ఎవరో పరుగెడుతున్న చప్పుడు వినిపించేసరికి ఆగి వెనక్కి తిరిగి చూశాను. తలలకు ఎర్రతువ్వాళ్లు చుట్టుకున్న ఇద్దరు వ్యక్తులు పరుగెత్తుకుంటూ వస్తున్నారు. ఒకడి చేతిలో ఇనపరాడ్, మరొకడి చేతిలో పొడవాటి కత్తి ఉన్నాయి. వాళ్లు మనుషులను దోచుకోరు. అతి తేలికగా చంపేస్తారు. శవాలను దొరకనీరు. అథవా దొరికినా సాక్షాలుండవు.**



వరండాలో గోడకు ఆనుకుని కూర్చున్నాను. నా పక్కనే పేము కుర్చీ ఉంది. అందులో కూర్చుందా మని అనిపించింది కాని లేవలేకపోతున్నాను. మార్బల్ బండలు చల్లగా ఉన్నాయి. సమయం ఎంతయి ఉంటుందో తెలియడం లేదు. చంద్రుడు కనబడడం లేదు. కళ్లమీదకు నిద్ర కూరుకు వస్తోంది. కాని నిద్రపోబుద్ధి కావడంలేదు. తెల్లవారేవరకు నిద్రపోకూడదు. కళ్లు మంటలుగా ఉన్నాయి.

కొద్దిసేపయిన తర్వాత వీధి తలుపు తెరుచుకుని గోవిందమ్మ వరండాలోకి వచ్చి నిలబడింది. రెండు నిమిషాల తర్వాత లోపలికి వెళ్లిపో బోతూ కుర్చీ పక్కన ఉన్న నన్ను చూసి ఆగి కుర్చీ దగ్గిరకు వచ్చింది. చీకటిలో నన్ను గుర్తు పట్టినట్లు లేదు. "రాజూ..." అని పిలిచింది.

"... రాజును కాను... నేను..." అన్నాను. నా మాటలు నాకే సరిగా వినిపించలేదు. నీరసంగా ఉంది.

వరండా లైటు వెలిగించింది. వెంటనే ఆర్పి "ఏమయింది, ఏమిటీ రక్తపు మరకలు?" అడిగింది కలవరపడుతూ.

జరిగింది చెప్పాను. "అయ్యయ్యో... ఎంత పని జరిగింది?... వాళ్లను నువ్వు గుర్తుపట్టగలవా?" అడిగింది.

"గుర్తు పట్టలేను. ఇప్పుడు టైం ఎంతయింది?"

"మూడు దాటింది. ఆస్పత్రికి వెళ్దామా?"

"తెల్లవారాక వెళ్దాం. బాగా అలిసిపోయాను. కొద్దిసేపు రెస్టు తీసుకుంటే కోలుకుంటాను".

"నాతో రా" చేయి అందించింది. "నడవగలవు కదూ?" అడిగింది.

"నడవగలను" ఆమె చేయి అందుకుని లేచి నిలబడ్డాను. ఆమె ఇంట్లోకి నడుస్తోంటే అడుగులో అడుగు వేస్తూ నెమ్మదిగా ఆమెను అనుసరించాను. వంటగదికి అవతలి పక్కన ఉన్న గది చూపించి, "లోపల మంచం ఉంది. పడుకో. తెల్లవారగానే ఆస్పత్రికి తీసుకువెళ్తాను... " అని నేను గదిలోకి రాగానే తలుపు దగ్గిరగా లాగింది. నా వెనక తలుపు మూసుకుపోయింది. లైటు వేశాను. గది మధ్యలోని మంచంమీద గోవిందమ్మ భర్త పడుకుని ఉన్నాడు. ఆమె పొరపాటున నన్ని గదిలోకి తీసుకువచ్చి ఉంటుందనిపించి తలుపు లాగాను. రాలేదు. హేండిల్ ఊడొచ్చింది. ఆయన పక్కన పడుకోవడం నాకు ఇష్టం అనిపించలేదు. బీరువా పక్కన ఉన్న కుర్చీలో కూర్చున్నాను. కిటికీలు వేసి ఉన్నాయి. గది విస్కీ వాసన వేస్తోంది. గోవిందమ్మ భర్త ఎప్పుడూ మందులోనే ఉంటుంటాడు.

అరగంట తర్వాత అనుకుంటాను, గది తలుపు శబ్దం కాకుండా తెరుచుకుంది. ఎవరో లోపలికి వస్తుంటే గోవిందమ్మేమోనని అనుకున్నాను. కాదు. ఇద్దరు వ్యక్తులు లోపలికి రావడం బయటినుండి లోపలికి పడిన వెలుగులో కనిపించింది. తలుపు మూసుకుపోయింది. లైటు స్విచ్ నొక్కినట్లుంది. బల్బు వెలిగి 'టుప్'మని మాడిపోయింది. లైటు వెలిగి ఉంటే బీరువా పక్కన ఉన్న నేను వాళ్ల కంటపడి ఉండేవాడిని. మంచంమీద పడుకున్న అతన్ని నాలుగు దెబ్బలు కొట్టారనుకుంటాను.. నిజానికవి నాకు తగలాల్సినవి. మొదటి దెబ్బ బలంగా కొట్టినట్లుంది. బాధతో మూలిగాడు. రెండో దెబ్బకు చనిపోయి ఉండాలి. ఏ మాటా వినబడలేదు.

"ఆ గోనెసంచి ఇటివ్వు" అన్నాడు ఒకడు. ఆ బొంగురు గొంతు నేను గుర్తుపట్టాను. అతని పేరే 'రాజు' అయి ఉండొచ్చు. మనిషిని గోనెసంచిలో పెట్టి బయటకు తీసుకువెళ్లిపోయారు. బతికిపోయాను. మన చాలా ఊళ్లలానే మా ఊరూను. శవాలు చస్తే దొరకవు. బతికి ఉన్నవాళ్లు సాక్షాలు చెప్పరు. గోవిందమ్మతో నేను విడిపోయాను కాని ఆమెకు ఏ విధంగా ద్రోహం చేయలేదు. అన్యాయం చేయాలని కూడా అనుకోలేదు. నా మీద ఇంత కక్ష పెంచుకుం టుందని ఊహించలేదు. నన్ను తక్కువ అంచనా వేసింది. ●


లైంగిక సమస్య

లింగవర్ధన్ యంత్రం ఉచితం

శీఘ్రస్ఖలనం, స్వప్న స్ఖలనం, నపుంసకత్వం, గనేరియా, సిఫిలిస్, నిస్సంతానం ఇత్యాది సమస్యలకు 100% విజయవంతమైన చికిత్స, ఒక కోర్సు మందులతోబాటు పూర్తిగా ఉచితమైన యంత్రమును కోరండి. మీ ఊహల మేరకు మీ అంగాన్ని దృఢమైన స్తంభనలతో 2"-3" పొడవున లావుగా పెంచండి.

Call us Immediately
(M) 09431025437/09835650684